సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 02 మార్చి 2025 | పేజీలు : 4




# జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

## మాదిగ అమరవీరుల ఆశయ సాధనకు కృషి

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్
-అమరుల త్యాగాలను మర్చిపోలేము
-అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నివాళులు

మిగతా 2లో



## గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

- నిరుపేదలను ఆదుకోవడంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆదర్శం
- గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ
- 15 వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన గాంధీజీ ఫౌండేషన్






# ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

- పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు
- పరీక్షలు జరిగే ప్రదేశాలలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలి
- జిల్లాలో 185 ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు,
- ఇంటర్ మొదటి, రెండవ వార్సిక పరీక్షలకు 1,47,211 మంది విద్యార్థులు
- పది వార్షిక పరీక్షలకు 51794 మంది విద్యార్థులు, 249 పరీక్ష కేంద్రాలు

మిగతా 4లో

రంగారెడ్డి -సూర్య టుడే :
జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి మార్చి 25 వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ మార్చి1
పవిత్ర మాసం రంజాన్ ప్రారంభాన్ని సూచించే నెలవంక, సౌదీ అరేబియాలో శుక్రవారం సాయంత్రం కనిపించింది. దీంతో సౌదీతో పాటు పలు గల్ఫ్ దేశాల్లో శనివారం నుండి ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), ఖతార్ కూడా శనివారం రంజాన్ మొదటి రోజు అని ప్రకటించాయి. ఇక భారత దేశంలో మార్చి2 నుండి ఉపవాసాలను పాటిస్తున్నారు.

ఈ నెలలో ముస్లింలు తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉంటారు. రంజాన్ సమయంలో ఉపవాసం ఉండటం ఇస్లాం ఐదు స్తంభాలలో ఒకటిగా పరిగణించబడుతుంది.

ఇది నెల ప్రారంభం, ముగింపును నిర్ణయించడంలో కీలకమైనది నెలవంక మాత్రమే. రంజాన్ మాసం ముగిసిన తరువాత ముస్లింలు ఈద్- ఉల్ - ఫితర్ పండుగను జరుపుకుంటారు.

# శివపార్వతుల కళ్యాణానికి ఎమ్మెల్యే శంకర్ దంపతులు

వెంకమ్మగూడ గ్రామాల్లో ఘనంగా శివపార్వతుల





కల్యాణోత్సవం లి (నందిగామ సూర్య టుడే మార్చి 1) నందిగామ మండలం ఉమ్మడి చెగూరు గ్రామం వెంకమ్మగూడ గ్రామంలో శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను గ్రామస్తులు ఘనంగా ఆహ్వానం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సృష్టికి లయకారుడు శివుడని ఆయన కరుణాకటాక్షాలతో ఈ లోకం సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు..

# కొండ మల్లేపల్లి మండల కేంద్రంలోని ఘనంగా మాదిగ అమరవీరుల నివాళి



కొండమల్లేపల్లి మండలం సాయి సూర్య న్యూస్ టు డే మార్చ్ 01దినోత్సవంమాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు కొండమల్లేపల్లి మండలంలోని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. అమరవీరుల త్యాగ ఫలితం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్ మాదిగ, మండల కోశాధికారి సాలయ మాదిగ, వసు కుల లక్ష్మణ్ మాదిగ, ధోనియాల గ్రామ శాఖ అధ్యక్షులు అందుగుల శ్రీను మాదిగ, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు యాదన్న మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు విజయవాతగా జరిగింది

# మాదిగ అమరవీరుల ఆశయ సాధనకు కృషి

యాచారం సూర్య న్యూస్ ( మార్చి 01):. తెలంగాణ రాష్ట్రంలో మాదిగ అమరవీరులు ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్ అన్నారు. శనివారం అనంతరం యాచారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు, అనంతం ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 30 సంవత్సరాలు ప్రస్తావన ఉద్యమ చరిత్రలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలని కోరారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు 9% రిజర్వేషన్ కేటాయించడం వారు తప్పుపట్టారు. జనాభా ప్రతిపాదికను బట్టి రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. 2 శాతం రిజర్వేషన్లు పెంచే వరకు ఈ పోరాటం మాగదని అమరవీరుల సాక్షిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య, మస్కు యాదగిరి, కావలి గణేష్, మస్కు శ్రీనివాస్, మస్కు అనిల్, చింతల బాలకృష్ణ, తోటరాజు, మస్కు కృష్ణ, గోల్కొండ ప్రవీణ్ ,మస్కు అశోక్, జోగు రాజశేఖర్, జోగు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



చండూర్ మార్చి 1 (సూర్య టుడే):
చండూర్ మండలం పరిధిలోని పుల్లెంల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం రోజు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. హైమవతి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికి తీసే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధించడం వలన ఉపాధ్యాయ వృత్తి పై గౌరవం పెరుగుతుందని ఆమె అన్నారు. విద్యార్థులైన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. రామేశ్వర్, పి. వెంకటేశం, కె. ధనమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో 'ఉచిత మెగా వైద్య శిబిరం




కొండ మల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టు డే మార్చ్ 01
కొండమల్లేపల్లి పట్టణంలోని హనుమాన్ దేవాలయం వద్ద హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పేదలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించి మందుల పంపిణీ చేస్తారని అన్నారు. ఉచిత మెడికల్ క్యాంపు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉమ్మడి పీఏ పల్లి మండల మండల కేంద్రంలోని ఘనంగాఅమరవీరుల నివాళులు అర్పిస్తున్న మాదిగల



ఉమ్మడి పీఏ పల్లి మండల సాయి సూర్య న్యూస్ టుడే మార్చ్ 01
మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు ఈ రోజూ ఎంఆర్పీఎస్ ఉమ్మడి పీఏ పల్లి మండల కమిటీ పోలే మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మారుపాక గోపాల్ మాదిగ జిల్లా నాయకులు ఏలేటి నరసింహ మాదిగ మండల సీనియర్ నాయకులు మద్దిమడుగు అచ్యుత్ కుమార్ మాదిగ పోల్కంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దోసపాటి సాలయ్య మాదిగ కార్యవర్గ సభ్యులు మద్దిమడుగు పెద్దులు మాదిగ మద్దిమడుగు ఎల్లయ్య మాదిగ మారేపల్లి శ్రీను మాదిగ తదితరులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది
అమరవీరుల త్యాగాలకు మాదిగలకు ఎబిసిడి వర్గీకరణ విషయంలో ప్రభుత్వం ఎంతో కృషి చేసింది మాదిగలు అందరూ కలిసి పనిచేయాలి జిల్లా నాయకులు తెలిపారు

# అమానవీయ ఘటన.. తల్లిని నడిరోడ్డుపై వదిలి వెళ్లిన కొడుకు



వనస్థలిపురం-సూర్య టుడే: హైదరాబాద్ శివారు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మనసురాబాద్‌లో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. చివరి దశలో ఆసరాగా ఉండాల్సిన కొడుకు .. వృద్ధురాలైన తల్లిని నడిరోడ్డుమీద వదిలేసి వెళ్లిపోయాడు. ఆమె కర్రపట్టుకుని దీనంగా రోడ్డు మీద కూర్చుని ఉంటే కాలనీ వాసులు అక్కున చేర్చుకున్నారు. కొడుకు చేసిన పనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకున్నారు. వృద్ధురాలిని పోలీసు వ్యాన్‌లో ఎక్కించుకుని అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఆలేటి ఆశ్రమంలో చేర్పించారు

# నవోదయ వృద్ధాశ్రమంలో సుదీప్ జాదవ్ జన్మదిన వేడుకలు



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 1): నవోదయ అనాథ ఆశ్రమంలో వృద్ధుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను.అని సుదీప్ జాదవ్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని 28 వ వార్డు గాంధీనగర్ కాలనీ రిటైర్డ్ హెడ్మాస్టర్ విఠల్ రావు సుమన్ దంపతుల ప్రథమ పుత్రుడు సుదీప్ జాదవ్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల నవోదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. సుదీప్ జాదవ్ మాట్లాడుతూ.. ఈ అనాథ ఆశ్రమంలో వృద్ధుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జి రంగారెడ్డి, మలగారి సత్యనారాయణ, జహీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

## లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా అధ్యక్షులు సంగు జానయ్య

చండూర్ మార్చి 1 (సూర్య టుడే):రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో 15 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ నెల నుండి మరొక పది మందిని పెంచి మొత్తం 30 మందికి నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ అఫ్ చండూరు సేవా అధ్యక్షులు లయన్ సంగు జానయ్య హాజరై, వారు మాట్లాడుతూ మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో, సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని తెలిపారు. మానవత్వానికి చేసే సేవ చాలా గొప్పదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఫౌండేషన్ల సేవలు విస్తృతం కావాలని ఆకాంక్షించారు. 15 నెలలుగా ప్రతినెల 1వ తేదీన ఇంత మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించడం అనేది అమోఘమైన విషయమని కొనియాడారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, లయన్



ఏను వెంకట్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఋషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

### - జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి


ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు,
అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు తీసుకున్న శిక్షణను అనుసరించి ఎలాంటి పొరపాట్లు జరుగకుండా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించబోకూడదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు.
పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యాంగా కేంద్రాలలో నిరంతర విద్యుత్ , తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. అవసరమైన చోట ఏఎన్ఎం లను కూడా నియమించాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులకు సూచించారు . పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి, అనంత్ రెడ్డి, చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్, పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకమ్మగూడలో ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

### ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్

### పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి





నందిగామ సూర్య టుడే మార్చ్ 1
మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలోని శివాలయంలో శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు పొందారు. హిందూ సనాతన ధర్మం ప్రకారం గ్రామాల్లోని దేవాలయాల్లో దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే శుభాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు పొందారు. ఈ కార్యక్రమంలోజడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, అశోక్, శ్రవణ్ పట్వారీ, రాజు, కుమార్, జె.కె నర్సింలు, నాయకులు మెండే కృష్ణ యాదవ్, జంగిలి కుమార్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

# ఘనంగా నెల్వలపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 1 కోరిన కోరికలు తీర్చే దైవంగా కొంగు బంగారమై గత 250 సంవత్సరాల క్రితం నుండి నెల్వలపల్లి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తుల నడుమ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 27న స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల నడుమ కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతినిత్యం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించడంతోపాటు ఆలయ కమిటీ నిర్వాహకులు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మార్చి ఒకటవ తేదీన స్వామివారికి అభిషేకాలు, ఆదివారం 2 వ తేదీన సాయంకాలం ఫలహారం బండ్లు, 3వ తేదీ సోమవారం 7 గంటలకు ప్రభ, మార్చి 4వ తేదీ మంగళవారం 8 గంటలకు స్వామివారి రథోత్సవ కార్యక్రమం రాత్రి 9 గంటలకు ధోపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పూజారి నర్రావుల పెద్ద జంగయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి ఎంతోమంది దాతలు ముందుకు వచ్చి స్వామి కృపకు ప్రార్దులవుతున్నారు. గుడికి, పెద్దతేరు పూల తేరులకు అలంకరణ దాత ఒంటెద్దు కృష్ణారెడ్డి, మల్లమ్మ తిరుమలగిరి వాసులు సమకూరుస్తున్నారు. అదేవిధంగా దేవాలయానికి గ్రామంలో విద్యుత్ లైట్లు నాయకుల ఏర్పాటుకు బొంత సావిత్రమ్మ వెంకటయ్యలు సహకరిస్తున్నారు. గుడికి లక్ష్మీ గణపతి ట్రేడర్స్ వారు రంగులు సమకూరుస్తున్నారు. పెద్దతేరు, పూలతేరు, కలర్స్ రథశాలతో బూరుగు పుష్ప శ్రీనివాసులు, సహకరిస్తున్నారు. రథోత్సవం కార్యక్రమం సందర్భంగా కోలాట బృందాన్ని సమకూరుస్తున్న వారు గజ్జల భ్రమరాంబిక శ్రీనివాస్ రెడ్డి, బాల్దూరి దీపికా చంద్రశేఖర్ లు నిర్వహణ కార్యక్రమాలను చూస్తున్నారు. వీరితోపాటు గ్రామంలో మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ఆర్థిక సహాయ సహకారాలు అందజేశారు. జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు హాజరై స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకోవాలని వారు పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేస్తున్నటువంటి భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సమకూరుస్తున్నారు. వేలాది మంది భక్తులు హాజరై స్వామి వారి రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించాలని ఆలయ పూజారి, జంగయ్య, వేద పండితులు గొట్టిముక్కుల నరసింహ శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.



## నిన్న బడి.. నేడు గుడి

### జనసేవకుడు.. సదర్ శ్రీను ఔదార్యం.



(నందిగామ సూర్య టుడే మార్చ్ 1)
ఎపురోహితుల జీతభత్యాల కోసం దేవాలయానికి రూ.40 వేలు అందజేతప్రార్థించే పెదాల కన్నా.. సహాయం చేసే చేతులే మిన్న.. ఈ నానుడిని అక్షరాల నిజం చేశారు..నందిగామ కు చెందిన సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్. గత కొన్ని ఏళ్లుగా గ్రామంలో ఉన్న శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో పనిచేస్తున్న పురోహితులు, సిబ్బందికి జీతభత్యాలు లేక అల్లాడుతున్న నేపథ్యంలో గ్రామ పెద్దల కోరిక మేరకు జనవరి నెల జీతభత్యాలను శనివారం రూ.40 వేలు అందజేశారు. ఈ సందర్భంగా సదరు శీను మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ఊరు కోసం ఉడత భక్తిగా చేయూతనందించే భాగ్యం లభించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. నిన్న పాఠశాల విద్యార్థులకు పరీక్షా పరికరాలను అందజేయడం.. నేడు దేవాలయ పురోహితులకు, సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వడం పట్ల సదర్ శ్రీనును గ్రామ పెద్దలు శాలువ వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, కొమ్ము కృష్ణ.
చంద్రపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, జిల్లెల్ల బాల్ రెడ్డి, ఏకుల వెంకటయ్య ,దార లింగం, ప్రభయ్యలున్నారు

## 12 వ జాతీయ స్థాయి ఈవీ గో కార్ట్ డిజైన్ ఛాలెంజ్ లో మెరిసిన గురునానక్ విద్య సంస్థల ఇంజనీరింగ్ విద్యార్థులు




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే మార్చి 1ప్రతిష్టాత్మక 12వ జాతీయ గోకార్ట్ డిజైన్ ఛాలెంజ్ లో ఎలక్ట్రిక్ వెహికల్ (ఎలక్ట్రిక్ వెహికల్స్) విభాగంలో రన్నరప్ స్థానాన్ని సాధించడం ద్వారా గురునానక్ విద్యాసంస్థల మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు మరోసారి తమ సాంకేతిక నైపుణ్యాన్ని, వినూత్న ప్రతిభను ప్రదర్శించారు. కోయంబత్తూరులోని కారీ మోటార్ స్పీడ్ వేలో ఐఎస్ ఈ మోటార్ స్పోర్ట్స్, ఉత్తరప్రదేశ్ నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 80 ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలలు పాల్గొనగా, కోయంబత్తూరులోని కుమారగురు కాలేజ్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఈజీ రేసింగ్ టీమ్ విజేతగా నిలిచింది.

సాంకేతిక లక్షణాలు ఈవీ గో-కార్ట్ హై-పెర్ఫార్మెన్స్ మోటార్ కంట్రోలర్ ను కలిగి ఉంది, ఇది 4.8 కిలోవాట్ల డిశ్చార్జ్ శక్తిని అందిస్తుంది, ఇది 64వి , 75 ఎహెచ్ సామర్థ్యంతో అధునాతన లిథియం-అయాన్ బ్యాటరీ ప్యాక్ బి ఎం ఎస్ మోడల్ (జెకె- బి1 ఎ2451 5 పి) తో పనిచేస్తుంది. ఈ కాన్ఫిగరేషన్ సరైన సామర్థ్యం, వేగం, చురుకుదనాన్ని నిర్ధారించింది. 32వీ, 15 ఏహెచ్ లను అందించే 100 సెల్స్ ను సమాంతరంగా కనెక్ట్ చేసిన 100 సెల్స్ ను (ఎల్ ఎఫ్ ఐ సి) ఎంపిక చేసింది. డిజైన్ చేసిన విధంగా, ఈవి గో-కార్ట్ గంటకు సుమారు 100 కిలోమీటర్ల గరిష్ట వేగంతో సాధించింది, ఈ వాహనం ఛార్జ్ కు 90-100 కిలోమీటర్ల ఆకట్టుకునే పరిధిని అందిస్తుంది మరియు కేవలం 5 గంటల్లో పూర్తిగా రీఛార్జ్ చేయవచ్చు, ఇది ట్రాక్ పై అసాధారణ ఓర్పు యుక్తిని ప్రదర్శిస్తుంది. వాహనం యొక్క తేలికైన (128 కిలోలు) నిర్మాణం, అత్యాధునిక మెటీరియల్స్ మరియు అధునాతన పునరుత్పత్తి బ్రేకింగ్ వ్యవస్థ పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహిస్తూ గణనీయమైన వేగాన్ని అందించాయి. విద్యార్థుల అంకితభావం, చాతుర్యం, ఇన్నోవేషన్ ఆధారిత విద్యకు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యానికి ఈ అసాధారణ విజయం నిదర్శనం.గురు నానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ విశ్వవిద్యాలయం కులపతి సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, గురు నానక్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్, గురు నానక్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్. హెచ్. ఎస్. సైనీ, డైరెక్టర్ డాక్టర్. సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ డాక్టర్. కె వెంకటరావు, డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్డీ, డాక్టర్న్ పి పార్థసారధి, జాయింట్ డైరెక్టర్, డీన్ అకడమిక్స్ డాక్టర్. ఎస్ .పి. యాదవ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్. బి. విజయకుమార్ తదితరులు జాతీయ వేదికపై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విజేతలను అభినందించడంతో పాటు విద్యార్థుల అసాధారణ విజయాల పట్ల తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ వారికి పారితోషకాలను అందచేశారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు





చండూర్ మార్చి 1 (సూర్య టుడే):
గట్టుప్పల్ మండల కేంద్రము లోని కాలురాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయం పాఠశాల లో ఫిబ్రవరి 28 న సర్. సి. వి. రామన్ జయంతి సందర్భంగా "జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు" ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, సైన్స్ లాబ్ ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీనియర్ రిసోర్స్ పర్సన్ సరోజా, పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు నీటి గుండం చుట్టూ శుభ్రతను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి



నల్గొండ మార్చి 1 సూర్య టుడే): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ గుండం పరిసరాలలో భక్తులు విడిచి వెళ్లిన దుస్తులను ఎప్పటికప్పుడు ఆలయ అధికారులు , తమ సిబ్బంది తో శుభ్రం చేయించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని బి.జె.పి ఓ.బీ.సీ చండూరు పట్టణ అధ్యక్షుడు గండు శ్రీకాంత్ గౌడ్ కోరారు. ఆయన ఇటీవల ఆ పరిసరాలను పరిశీలించినప్పుడు ఆ శుభ్రంగా ఉన్నట్లు తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి శుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకుని భక్తులకు సహకరించాలని కోరారు.

# జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక వరం


## - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి1 రంగారెడ్డి జిల్లా బొంగ్లూర్ సమీపంలోని ప్రమీద గార్డెన్ లో మేఘా జాబ్ మేళాను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శనివారం ప్రారంభించారు.టాస్క్ ద్వారా 30 కంపెనీలలో 4 వెయ్యిల పై చీలుకు ఉద్యోగ అవకాశలు కల్పించడం అభినందనియమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.నియోజకవర్గం లో నిరుద్యోగ యువతకు మేఘా జాబ్ మేలను ఉపయోగించు కోవాలని తెలిపారు.
తెలంగాణ తెచ్చుక్కున్నదే నీళ్లు, నిధులు,నియామకాల కోసమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మసీటి ప్రాంతంలో ఫోర్త్ సిటీ ఏర్పాటు కోసం కంకణ బద్దులై పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.స్కిల్స్ యునివర్సిటీతో యువతకు ఉపాధి అవకాశలు కల్పించనున్నట్లు తెలిపారు.
స్థానిక యువకులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రైవేట్ యాజమాన్యలకు తెలిపారు.
అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఎంపీ తో కలిసి అందించారు.
ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువత మేగా జాబ్ మేలను సద్వినియోగ పరచుకోవాలన్నారు.నియోజకవర్గ యువత కోసం 30 కంపెనీల ద్వారా ఉద్యోగావకాశలు కల్పించడం కోసం కృషి చేసిన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిని అభినందించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.కుటుంబంలో ఒక ఉద్యోగం వస్తే ఆ కుటుంభం మొత్తం ఆనందంగా ఉంటుందని, ఆ ఉద్యోగం వారిని మరొకరిపై ఆధారపడకుండ చేస్తుందన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగుల కోసం స్కిల్ యూనివార్సిటీ ద్వారా యువతీ యువకులకు వృత్తి నైపుణ్య విద్యను అందించి ఉద్యోగ అవకాశాలు అందిస్తున్నారని తెలిపారు.

# శివపార్వతుల రథోత్సవం, పల్లకి సేవ పులకించిన భక్తజనం

## - ఆకట్టుకున్న మహిళల కోలాటం ఆటపాటలు.
## -విద్యుత్ కాంతుల నడుమ పల్లకి సేవ.





చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 1(శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చింతపల్లి శివాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం శనివారం తెల్లవారుజామున సాగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు వందలాదిమంది తరలివచ్చారు. కల్యాణ మహోత్సవం తర్వాత%ౌ% రథాన్ని అధిష్టించి.. గ్రామ పురవీధుల్లో విహరించడం ఆనవాయితీగా వస్తున్నదని ఆలయ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య తెలిపారు.అర్చక వేదపండితులు ఆదిత్య సత్యనారాయణ శర్మ, ఆదిత్యని మహేందర్ శర్మ, ఆదిత్యని భాస్కర్ శర్మ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మంగళవాయిద్యాలు, ఢమరుక ధన్వులు.. అశేష జనవాహిని మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. అంతకు ముందు ఆలయం నుంచి రథం వరకు స్వామి అమ్మవార్ల ఉత్స విగ్రహాలను పల్లకీలో తోడుకొని వచ్చి. ఆలయ సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. అదేవిధంగా సాయంకాల సమయంలో శివపార్వతులను పల్లకిలో అలంకరించి సాంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవను ప్రారంభించారు. విద్యుత్ దీపాలంకరణలో కోలాట బృందంచే, డిజె సౌండ్ సిస్టం, భారత్ బ్యాండ్ తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ పల్లకి సేవ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య, వీరమల్ల యాదయ్య, చెనమోని రాములు, బొడ్డు మహేష్, సోమరాజు ప్రదీప్, గోవింద్ ప్రసాద్, వెన్నం శేఖర్, ఉప్పల యాదయ్య, సోమరాజు రాధా కిషన్, పసునూరు వెంకటేష్, ఎర్ర వెంకటయ్య, ఎల్లంకి శ్రీను, ఎల్లంకి శేఖర్, బోలసాని సత్యనారాయణ, సోమరాజు సాయి, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తాం : ఎమ్మెల్యే శంకర్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి1): అభివృద్ధి అనేది ప్రజాస్వామ్య ప్రభుత్వంలో నిరంతర ప్రక్రియ అక్కడక్కడ కొన్ని సమస్యలు ఉన్న మాట వాస్తవం ఎక్కడ 100% అభివృద్ధి అనేది జరగదు అలా అయితే ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి కానీ చాలావరకు సమస్యలు అలాగే ఉన్నాయని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాల కాలంలో అన్ని రకాలుగా చిన్నాభిన్నం చేశారని అందుకే ప్రజలు ఆ పార్టీకి చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చారని అన్నారు.
సబ్బండ వర్గాలకు చెందిన ప్రజలు ఇచ్చిన అవకాశం వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు కోవడానికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని అన్నారు. మా నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగు హామీలను నెరవేర్చడం జరిగిందని రాష్ట్రంలో అన్ని పథకాలను చేపట్టి అభివృద్ధి బాటలో పయనిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ గ్రామంలోకి వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ప్రతి ఇంట్లో ఏదో ఓరకంగా సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ సిలిండర్లు, ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు భరోసా ఇలా ఎవరు దేనికి అర్హులో వారు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన మహిళలు 80 శాతం బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు, 85% గృహ జ్యోతి పథకాన్ని అలాగే చాలామంది లబ్ధిదారులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇప్పటికే రెండు కోట్ల రూపాయలు అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని. నెలకు దాదాపు 500 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇన్ని రకాల పథకాలు ఇచ్చిన ప్రచారం చేయడంలో వెనుకబడి ఉన్నామని అన్నారు. అభివృద్ధి అనేది ఎక్కడ 100% జరగదు ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎన్ని ప్రభుత్వాలు పోయినా సమస్యలు అనేవి కొన్ని అలాగే మిగిలే ఉంటాయి. ఎక్కడ ఏ లబ్ధిదారుడు నష్టపోయాడో వారిని గుర్తించి వారికి న్యాయం చేసే దిశగా ముందుకు పోతామని అన్నారు. మా ప్రభుత్వం వల్ల లబ్ధి పొందిన ప్రతి ఇంటికి వెళ్లి వారిని కలవడం జరుగుతుందని. గ్రామస్థాయిలో మేము చేసే కార్యక్రమాలు ప్రజల ముందుంచి వారికి వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని. సిసి రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, అవసరమైన బిల్డింగులు నిర్మించడం జరిగిందని అన్నారు అక్కడక్కడ కొన్ని సమస్యలున్న మాట వాస్తవం ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ తద్వారా అందరికీ న్యాయం చేసి తీరుతామని అన్నారు. మాకు పార్టీలతో సంబంధం లేదు ప్రతి పేదవాడు మా వాడే మేము అధికారులతో సూచనలు తీసుకుంటాం, మీడియా ద్వారా సలహాలు తీసుకుంటాం, అదేవిధంగా పార్టీ కార్యకర్తల భాగస్వామ్యంతో ముందుకు వెళ్తాం అని అన్నారు.